

థియేటర్ల బంద్ లేదు

4 లో


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




ఓటీటీలోకి 'హిట్ 3'..

4 లో


Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :145 | ఆదివారం 25 మే 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695




2 లో

# రేవంత్ రాజీనామా చేయాల్సిందే..

## బీజేపీ నేతలెందుకు స్పందించరు: కేటీఆర్

**• నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ బట్టబయలు • కాంగ్రెస్ అంటే కరప్షన్ • బీజేపీ నేతలు నోరు మెదపకపోవడం దారుణం • రేవంత్ ఓటుకు నోటు నుంచి... యంగ్ ఇండియా దందా వరకు • బీజేపీ - కాంగ్రెస్ కుమ్మక్కు • రాహుల్ ఎందుకు మౌనంగా ఉన్నారు? - కేటీఆర్**

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు బట్టబయలైంది. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ సీఎం పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. హస్తిన పెద్దల కాళ్లు పట్టుకోవడానికే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. బీజేపీ నాయకత్వం కాంగ్రెస్ నేతలను కాపాడుతోందని సంచలన ఆరోపణలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'ఓటుకు నోటు కుంభకోణం ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు తెలంగాణ ఏటీఎంలా మారిపోయింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు పంపిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. పీసీసీ పదవి కోసం రేవంత్ రూ.50 లక్షలు ఇచ్చారని కాంగ్రెస్ నేతలే ఆరోపణలు చేశారు. ఇప్పుడు సీటుకు రూట్ కుంభకోణం బయటపడింది. రేవంత్ రెడ్డి వైఖరితో దేశవ్యాప్తంగా తెలంగాణ పరువు పోయింది.



2 లో

## రాష్ట్రాలకు ఉన్న హక్కులను బీజేపీ హరిస్తుంది

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లో ఇటీవల నక్సలైట్‌లను చంపిన ఘటన బాధాకరమని సీపీఐ జాతీయ నాయకులు నారాయణ తెలిపారు. దేశమంతా బాధపడుతుంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంతోషపడుతున్నారని విమర్శించారు. 2026కి నక్సలిజాన్ని రూపుమాపుతామని మోదీ, అమిత్ షా చెబుతున్నారని అన్నారు. మనుషులను చంపగలరు కానీ సిద్ధాంతాలను చంపలేరని చెప్పారు. ఇలాంటి అమిత్ షాలు వెయ్యి మంది వచ్చిన నక్సలిజాన్ని చంపలేరని చెప్పారు. నల్లమల గిరిప్రసాద్ వర్ధంతిలో పాల్గొనడం ఒక వైపు బాధగా ఉంది మరో వైపు గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు.

# ప్రపంచం తోనే పోటీపడాలనేదే కాంగ్రెస్ తపన : డిప్యూటీ సీఎం భట్టి

**• 2050 విద్యుత్ అవసరాల దృష్టితో కాంగ్రెస్ కార్యచరణ • ఎడారుల్లో సూర్యుడు - తెలంగాణకు విద్యుత్! రాజస్థాన్‌లో సోలార్ ప్రాజెక్టులు • మెగా జాబ్ మేళాలో 5 వేల ఉద్యోగాలు భట్టి విక్రమార్క చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్లు • ఇది 'ఇందిరమ్మ రాజ్యం' - ప్రతి రూపాయి ప్రజలకే • బీఆర్ఎస్ దోపిడి చేస్తే న్యాయం, మేము పంచితే అన్యాయమా • ఫామ్ హౌస్ నాయకులు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు • 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం - దేశ చరిత్రలోనే ఇదొక రికార్డ్: డిప్యూటీ సీఎం**



2 లో

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** 2050 సంవత్సరానికి అవసరమైన విద్యుత్ ను లెక్క కట్టి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ ప్రాజెక్టులను నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తుపై అంచనా వేసి దూర దృష్టితో పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచం తోనే పోటీపడాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ తపనని వివరించారు. వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీల సహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.

## సిస్టర్ స్ట్రోక్‌తో కేటీఆర్ చిన్నమెదడు చితికిపోయింది : మంత్రి సీతక్క



2 లో

## ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ : బండి సంజయ్



2 లో

## ఆ దెయ్యాలు ఎవరో కేటీఆర్ చెప్పాలి: మంత్రి పొన్నం డిమాండ్



2 లో

## కవిత ఎపిసోడ్‌ను డైవర్ట్ చేయడానికే కేటీఆర్ డ్రామా : పీసీసీ చీఫ్ మహేష్



2 లో

# బీజేపీతో బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం: మంత్రి శ్రీధర్ బాబు

**• మీ అప్పులకు మేమే వడ్డీ కడుతున్నాం • రాహుల్ గాంధీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కి లేదు • తెలంగాణ అభివృద్ధిని చూడలేకే బీఆర్ఎస్ నాయకుల విమర్శలు • మీరు నచ్చకే ప్రజలు మమ్మల్ని ఎంచుకున్నారు • రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి, అడ్డంకులు కాదు: మంత్రి శ్రీధర్ బాబు**



2 లో

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** అధికారంలో ఉన్నపుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ)... ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు.ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థే గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చిపోయారా..? అంటూ ఎద్దేవా చేశారు.

## కడపలో జరిగేది

# మహానాడా.. దగానాడా..?

**• మహానాడు పేరుతో దగానాడు జరగబోతోంది**
**• మినీ మహానాడు జరపాల్సిన అధ్యక్షుడే సభకు డుమ్మా - పేర్ని నాని**
**• ఎన్టీఆర్ టీడీపీ వేరు.. ఇప్పుడు టీడీపీ వేరంటున్నారు**

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** చంద్రబాబు నాయకత్వంలో మహానాడు పేరుతో దగానాడు జరగబోతోందని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. కేవలం ఏపీలోని ప్రజలకే కాదు.. జెండా మోసిన కార్యకర్తలకు కూడా దగానాడే అని విమర్శించారు.. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. మహానాడుపై విమర్శలు గుప్పించారు.



2 లో





2 లో

## వికసిత్ భారత్ కు అనుగుణంగా

# తెలంగాణ రైజింగ్ 2047

## : సీఎం రేవంత్ రెడ్డి

**• 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం • తెలంగాణ మహిళల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి • వెనుకబడిన రాష్ట్రాలకు సముచిత మద్దతు కావాలి • కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం కాదు • ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు - రాష్ట్రపతి ఆమోదానికి బిల్లులు పంపాం • యువతే భవిష్యత్ - లక్ష ఉద్యోగాలే సాధికారతకు నాంది : రేవంత్ వెల్లడి • కులగణనలో దేశానికి తెలంగాణ ఆదర్శం • సైనికుల ధైర్యానికి తెలంగాణ మద్దతు • తెలంగాణ రైజింగ్'కు లక్ష్యంగా మహిళా సాధికారత, యువత, రైతులకు పటిష్ట ప్రణాళిక - సీఎం రేవంత్ రెడ్డి**

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశ పురోభివృద్ధి ప్రతి రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతం అభివృద్ధితో ముడిపడి ఉంటుంది. వికసిత్ భారత్ కు అనుగుణంగా 'తెలంగాణ రైజింగ్ 2047' అనే నినాదంతో మా రాష్ట్ర కార్యచరణ పథకాన్ని సమర్పిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్డు మ్యాప్ ప్రతిబింబం అన్నారు. ఇంత సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. ఇవాళ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన సీఎం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆయా ప్రాంతాలకు మద్దతుగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల సామర్థ్యాలను ఉపయోగించుకోవడం అత్యవసరం అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించాలని జాతీయ వృద్ధిలో సమతుల్యత చాలా కీలకం అన్నారు. ఈ రోజు మనం చేసే చర్చలు దేశ ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయని చెప్పారు.



2 లో

## రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి: ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శనివారం ఢిల్లీలో జరిగిన నీతిఆయోగ్ సమావేశం అనంతరం ప్రధానిమోదీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన అంశాలు, పలు ప్రాజెక్టుల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ప్రధానిని కోరారు. హైదరాబాద్‌లోని మెట్రో రైలు ఫేజ్ 2 విస్తరణ ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానిని కోరారు.

# గోదావరి జలాలను ఏపీ ఎత్తుకుపోతుంటే.. సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు..?

## - హరీశ్‌రావు



2 లో

**• జలాల దోపిడికి దారి వేసిన కాంగ్రెస్ - పోరాడని ప్రభుత్వం చేతగానిదే! • రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం! • బనకచర్లకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు - ఇదే తెలంగాణకు ఎందుకు లేదు? • 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభం • నీటి హక్కులపై పోరాటం లేదు • కేంద్రం దోపిడి చేస్తుంటే - తెలంగాణ నేతలు మౌనం ఎందుకు? • నేడు గోదావరి... రేపు కృష్ణా ? - హరీశ్‌రావు**

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకుపోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లు..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం.

## రేవంత్ రాజీనామా చేయాల్సిందే - కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు బట్టబయలైంది. రేవంత్ రెడ్డితో రాజీనామా చేయించి నిష్పక్షపాతంగా విచారణ చేయించాలి. రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారో అర్థమవుతోంది. హస్తిన పెద్దల కాళ్లు పట్టుకోవడానికే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. ఢిల్లీ బాసులకు రేవంత్ రెడ్డి వేల కోట్లు చందాలు ఇస్తున్నారు. లీడర్లు, కాంట్రాక్టర్లతో రేవంత్ దందాలు చేశారు. రేవంత్ జపాన్? పర్యటనపై మాకు అప్పుడే సందేహాలు వచ్చాయి. యంగ్ ఇండియా పేరుతో దందా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో భారీ వసూళ్లను పాల్పడ్డారు. రేవంత్ రెడ్డి వ్యవహారంలో రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ సీఎం పదవి నుంచి తప్పుకోవాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి రేవంత్‌ను తప్పించాలి.

మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేస్తే ఇప్పటి వరకూ బీజేపీ నేతలు స్పందించలేదు. వాల్మీకి స్కాంపై నోరు మెదపరు. సివిల్ సప్లయ్ స్కాంపై ఎలాంటి చర్యలు లేవు. బీజేపీకి నిజాయితీ ఉంటే ఈ స్కాంలపై స్పందించాలి. తెలంగాణలో ఎవరు ఎవరితో కుమ్మక్కు అవుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. గవర్నర్‌ని కలిసి సీఎం అవినీతిపై చర్యలకు డిమాండ్ చేస్తాం. నెల రోజుల్లో చర్యలు తీసుకోకుంటే మా పార్టీ కార్యచరణ తీసుకుంటాం అని హెచ్చరించారు.

యడ్యూరప్పపై విమర్శలు వస్తే రిజైన్ చేయాలని కర్ణాటక కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయలేదా?. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని అందరికీ తెలుసు. డీకే శివకుమార్‌ను తొలగించాలని కర్ణాటకలో బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కానీ, తెలంగాణలో మాత్రం బీజేపీ నేతలకు ఏమైంది?. హెరాల్డ్ కేసుపై రేవంత్ ఎందుకు స్పందించలేదు?. బీజేపీ నాయకత్వం కాంగ్రెస్ నేతలను కాపాడుతోంది. బీజేపీ నేతలకు దమ్ముంటే రేవంత్ వ్యవహారంపై వెంటనే స్పందించాలి' అని డిమాండ్ చేశారు.

## ప్రపంచం తోనే పోటీపడాలనేదే కాంగ్రెస్ తపన : డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు.


ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్, విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్, హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు. ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శించారు.

బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా..... రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.

దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు.

## రాష్ట్రాలకు ఉన్న హక్కులను బీజేపీ హరిస్తుంది

మొదటి పేజీ తరువాయి



నల్లమల గిరిప్రసాద్ చరిత్ర ఖమ్మం జిల్లా ప్రజలకు చెప్పనక్కర్లేదని అన్నారు. తాను జిల్లాలో ఉన్నప్పుడు చాలా సమస్యలు వచ్చాయని, ఆయనే ప్రత్యక్షంగా వచ్చి వాటిని తీర్చేవారని గుర్తుచేశారు. ఆయన చివరి ఊపిరి పోయేవరకు కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం పని చేశారని చెప్పారు. శనివారం నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మీడియాతో మాట్లాడారు. మీరు ఎంతమంది విప్లవకారులని చంపిన సిద్ధాంతాన్ని చంపలేరన్నారు.నక్సలైట్‌లు శాంతి చర్చలకు పిలిస్తే ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. నక్సలైట్‌లు ప్రమాదకరమని అంటున్నారని.. రాజ్యాంగానికి ప్రమాదకరం బీజేపీనే అని విమర్శలు చేశారు.

రాష్ట్రాలకు ఉన్న హక్కులను బీజేపీ హరిస్తుందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు చట్ట తీసుకుని వచ్చారని చెప్పారు. ఓట్ల కోసం పదవి కాపాడుకోవటానికి దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదా అని నిలదీశారు. మనం ట్యాక్స్ కట్టిన డబ్బులను కొంతమంది ఎగ్గొట్టి పోతే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. మన దగ్గర రాజకీయాలు వ్యాపారం అయిపోయ్యాయని ఆరోపించారు. ఉదయం ఒక పార్టీ సాయంత్రం ఒక పార్టీకి మారుతున్నారని చెప్పారు. గతంలో రౌడీలు రోడ్లపై గొడవలు పడేవారని, వారంతా ఇప్పుడు రాజకీయాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారని విమర్శలు చేశారు. సీపీఐ, సీపీఎం ఒకటి కావాలని, ముందు మనం కలిస్తే లెఫ్ట్ పార్టీలకు బలం వస్తుందని చెప్పారు. వామపక్ష యోధులు ఒక్కటి కావాల్సిందేనని సీపీఐ నేత నారాయణ కోరారు.

## కడపలో జరిగేది మహానాడా.. దగానాడా..?

### - పేర్ని నాని

మొదటి పేజీ తరువాయి

జిల్లా జిల్లాకు జరిగిన టీడీపీ కార్యకర్తల ఆక్రోశనాడులు అందరూ చూశారని.. ఓ జిల్లాలో మాజీ సీనియర్ మంత్రి బాధ అంతా ఇంతా కాదన్నారు.. ఈ బాధ పగవాడికి కూడా రాకూడదు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు.. ఒక్కచోట కూడా రాష్ట్ర ప్రజలకు తాము ఈ ఏడాదిలో ఈ మేలు చేశాము అని చెప్పిన దాఖలాలు లేవని ఆరోపించారు.. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 15 ఏళ్ల ఆవేశం స్టార్, రెడ్ బుక్ స్టార్.. అందరికీ బాస్ చెప్పుకునే మోడీ కూడా ఏపీకి చేసిన మేలు ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు.. ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకుని జనాల్లోకి వెళ్లాలని సిగ్గుపడుతున్నారని విమర్శించారు..

కడపలో జరిగేది మహానాడా.. దగానాడా.. వాళ్ళే చెప్పాలని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. మరో జిల్లా మినీ మహానాడు జరపాల్సిన అధ్యక్షుడే సభకు డుమ్మా కొట్టారని.. ఎన్టీఆర్ ఉన్నప్పుడు టీడీపీ వేరు.. ఇప్పుడు టీడీపీ వేరని కార్యకర్తలు ఏడుస్తున్నారన్నారు.. ఎన్టీఆర్ టైం నుంచి పార్టీలో ఉన్నాను అని చెప్పుకునే నేతకు ఓ బ్యానర్ కూడా లేదని బాధపడుతున్నారని చెప్పారు.. ఇంకొక జిల్లాలో కేసులు పెట్టించుకుని పదవుల కోసం రమ్మన్నారని.. ఇప్పుడు పదవులు అమ్ముకుంటున్నారని ఆవేదనకు గురవుతున్నారన్నారు.. మరో జిల్లాలో ఓ మాజీమంత్రి కుమారుడు జగన్ హయంలోనే మాకు మర్యాద దొరికింది.. ఇప్పుడు అది కూడా లేదు అంటున్నారని చెప్పారు.. ఒక ఏడాది ప్రభుత్వాన్ని నడిపి ప్రజలకు చేసింది శూన్యమని తెలిపారు.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రెండూ లేవని.. తండ్రీకొడుకులు ఇద్దరూ మూటలు కట్టుకుంటున్నారని తీవ్రంగా ఆరోపించారు.

## వికసిత్ భారత్ కు అనుగుణంగా 'తెలంగాణ రైజింగ్ 2047' - సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

పదేళ్లలోనే మా లక్ష్యం చేరుకోవాలనే సంకల్పం..

ట్రిలియన్ డాలర్ల డీఎస్ డీపీ సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. జాతీయ స్థాయి అంచనాల ప్రకారం ఈ లక్ష్యం 15 ఏళ్లలో సాధ్యమవుతుందని భావిస్తున్నాం. కానీ ఈ వచ్చే పదేళ్లలోనే ఈ లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో తెలంగాణ ఉందన్నారు. ఇది కేవలం కోరిక మాత్రమే కాదని వ్యూహాత్మక ప్రణాళిక, స్పష్టమైన దిశతో ముందుకు సాగుతున్న లక్ష్యం అన్నారు. ప్రతి ఆరేళ్లకు ఒక సారి మా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని రెట్టింపు చేసే సామర్థ్యాన్ని మేం స్థిరంగా కొనసాగించామని ఇదే ఊపుతో ప్రస్తుత దశాబ్దంలోనే మా జీఎస్ డీపీని ఐదు రెట్లు విస్తరించడంపై దృష్టి సారించామన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లో మహిళా సాధికారత కీలకం అని అందుకే మా ప్రభుత్వం మహిళా స్వావలంబన, పెట్టుబడులు, చలనశీలత, ఆర్థికాభివృద్ధిని దన్నుగా నిలిచే పథకాలను రూపొందించామన్నారు.

ఆ రెండు బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి పంపించాం..

యువత సాధికారతపైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందని తెలంగాణ ప్రభుత్వం గుర్తించిందని వారికి నైపుణ్యాలు కల్పించడమే మన ముందున్న అసలైన సవాల్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని కీలక పరిశ్రమల్లో మరో లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించబడ్డాయన్నారు. రైతు సంక్షేమం, ఉత్పాదకత మెరుగుపర్చడం, నమ్మకమైన స్థిర ఆదాయాలను కల్పించేందుకు అనేక కార్యక్రమాలు ప్రారంభించామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. కులగణనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారిందని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలనే నిర్ణయానికి మా అసెంబ్లీ తీర్మానం ప్రేరణ నివ్వడం మాకు గర్వకారణం అన్నారు. పహెల్గాం ఉగ్రదాడిని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో మన దేశ సాయుధ దళాలు చేపట్టిన ప్రతి చర్యకు మేం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఆపరేషన్ సిందూర్ లోపాల్గొన్న సైనికులకు తెంలగాణ పూర్తి మద్దతు ప్రకటించిందని సైన్యం ధైర్యానికి త్యాగాలకు తెలగాణ సెక్యూట్ చేస్తోందన్నారు.

## సిస్టర్ స్ట్రోక్‌తో కేటీఆర్ చిన్నమెదడు చితికిపోయింది : మంత్రి సీతక్క



**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** తండ్రికి లేఖ రాసి.. సిస్టర్ కవిత ఇచ్చిన స్ట్రోక్‌తో కేటీఆర్ చిన్నమెదడు చితికిపోయిందని మంత్రి సీతక్క విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియా వేదికగా స్పందించిన మంత్రి సీతక్క. గోబెల్స్ ప్రచారంలో ఆయన్ను మించినవారే లేరని ఎద్దేవా చేశారు. కవిత చెప్పిన దెయ్యం కేటీఆరే కావొచ్చని, రాహుల్ గాంధీ పై మాట్లాడే స్థాయి కేటీఆర్ కు లేదన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షపాత్ర ఎలా ఉంటుందో కేటీఆర్ మర్చిపోయారన్న సీతక్క.. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పత్రికకు సహాయపడటం తప్పా? అని ప్రశ్నించారు. గులాబీ కూలీల రూపంలో బీఆర్ఎస్ దోచుకుందని విమర్శించారు.

కాళేశ్వరం విషయంలో కమీషన్లు తీసుకున్నప్పుడు లేని భయం.. నేడు కమిషన్ ముందుకు రావడానికి భయపడుతున్నారన్నారు. దానిని కప్పి పుచ్చుకునేందుకు ఈనాడు కాళేశ్వరానికి కాంగ్రెస్ బాంబులు పెట్టిందని అబద్ధాలు చెప్తున్నారన్నారు. అబద్ధానికి ప్రతినిధి గోబెల్స్ ఉంటే.. దానిని మించి అబద్ధాల పునాదులపై పార్టీని నడిపిస్తున్నారని, బెస్ట్ అవార్డు వస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉండేందుకు, ప్రజల కోసం పనిచేసేందుకు కేటీఆర్ లాంటి నాయకుడు పనికిరారని అసహనం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై ఒకలా, ఈడీపై ఒకలా విమర్శలు చేస్తున్నారని, కవిత అన్న దెయ్యం కేటీఆరే అయి ఉండొచ్చన్నారు.

## ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ : బండి సంజయ్

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** దేశంలో ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమా ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. జాతీయ న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం కింద దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఫోరెన్సిక్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకోసం రూ.2,254.43 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని అన్నారు. ఈ పథకం ద్వారా ఫోరెన్సిక్ కేంద్రాల్లో అత్యాధునిక సాంకేతికతలైన కృత్రిమ మేధస్సు , మెషిన్ లెర్నింగ్, ఆటోమేటెడ్ సిస్టమ్స్‌ను అమలు చేయనున్నారు. కొత్త నేర న్యాయ చట్టాలు పకడ్బందీగా అమలు కావాలంటే సైంటిఫిక్ ఎవిడెన్స్ తప్పనిసరని అని పేర్కొన్నారు.

ఈ యూనిట్లు నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ, విశ్లేషణను వేగవంతం చేసి, న్యాయ వ్యవస్థలో ఖచ్చితత్వం, సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. ఈ పథకం 2024-25 నుండి 2026-27 వరకు అమలు చేయబడుతుందని.. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కొత్త ఫోరెన్సిక్ లాబొరేటరీలు, 29 ఫోరెన్సిక్ టీమ్‌లు, 900 ఫోరెన్సిక్ వాహనాలు, 37,000 మంది ఫోరెన్సిక్ నిపుణుల శిక్షణ కార్యక్రమాలు, 650 జిల్లా ఫోరెన్సిక్ యూనిట్ల ఏర్పాటు జరుగుతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నేరాల విచారణలో వేగవంతం అవుతుందని, అలాగే పారదర్శకత పెరిగి, సరైన న్యాయం అందించడంలో సహాయపడుతుందని బండి సంజయ్ తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి: ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

గతంలో నిర్మించిన 69 కి.మీ ఫేజ్-I తరువాత 76 కి.మీ పొడవుతో ఐదు కారిడార్ల ఫేజ్-II ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి పంపామన్నారు. రూ. 24,269 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ జాయింట్ వెంచర్ (జెవీ) ప్రాజెక్టులో కేంద్ర వాటా 18 శాతం కాగా, రాష్ట్ర వాటా 30 శాతం. ఇటీవలి కాలంలో చెన్నై, బెంగళూరుకు ఆమోదించిన మెట్రో ప్రాజెక్టుల ఆధారంగా హైదరాబాద్ ప్రాజెక్టుకు కూడా అనుమతి ఇవ్వాలని ప్రధానిని కోరారు. మరోవైపు హైదరాబాద్ మహానగరం చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు అభివృద్ధి, భూసేకరణకు వ్యయంలో 50 శాతం భారాన్ని రాష్ట్రప్రభుత్వం భరించేందుకు సిద్ధం ఉందని ప్రధానికి తెలిపారు. RRR పనులను ఉత్తర, దక్షిణ భాగం లో రెండూ ఒకేసారి ప్రారంభించాలని కోరారు. అలా చేస్తే వ్యయం తగ్గుతుందని వివరించారు. RRRకు సమాంతరంగా 370 కి.మీ పరిధిలో రీజినల్ రింగ్ రైల్వే లైన్ కు కేంద్రం సహకరించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలోని డ్రైపోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ లోని బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కోరారు. ఇది ఔషధ ఎగుమతులు, తయారీ రంగ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

తెలంగాణలో ఇండియా సెమీకండక్టర్ మిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌లో R&D కేంద్రాలు, మౌలిక వసతులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ISM ప్రాజెక్టుకు ఆమోదం తెలిపితే పెట్టుబడులు, ఉద్యోగాలు పెరుగుతాయన్నారు.

హైదరాబాద్, బెంగళూరు డిఫెన్స్ కారిడాన్ అభివృద్ధి చేయాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రక్షణరంగంలో మొదటినుంచి హైదరాబాద్ కీలకంగా ఉంది. ఈ రంగంలో MSME లను ప్రోత్సహించడం ద్వారా తెలంగాణకు సహకారం అందించాలని కోరారు.

## గోదావరి జలాలను ఏపీ ఎత్తుకుపోతుంటే.. సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు..? : హరీశ్‌రావు

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకుపోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లు..? అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభం? అని హరీశ్‌రావు అడిగారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డి పాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి గారూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఆ దెయ్యాలు ఎవరో కేటీఆర్ చెప్పాలి - మంత్రి పొన్నం డిమాండ్




**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీలో దెయ్యాలున్నాయని వ్యాఖ్యనించారు.. ఆ దెయ్యాలెవ్వరో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమాధానం చెప్పాలని మంత్రి పొన్నాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. శనివారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కేక్ కట్ చేయగా పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ మాట్లాడడం కాదని.. ముందుగా పార్టీ అంతర్గతంగా జరుగుతున్న అంశాలపై మాట్లాడాలని హితవు పలికారు. కేసీఆర్ పక్కన దెయ్యాలు ఉన్నాయని, అందుకు తమ లేఖ లీక్ కావడమే నిదర్శనమని స్వయంగా కవిత చెప్పారని గుర్తు చేశారు. కవిత చేసిన వ్యాఖ్యలకు ముందు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత ప్రశ్నిస్తే అప్పుడు జవాబు చెబుతామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## బీజేపీతో బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం: మంత్రి శ్రీధర్ బాబు

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** అధికారంలో ఉన్నప్పుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ)... ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు.ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థే గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చిపోయారా..? అంటూ ఎద్దేవా చేశారు. ఆధారాల్లేకుండా అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని సమర్థిస్తున్నారా... లేదా..? అని చెప్పాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. 60 ఏళ్ల కలను సాకారం చేస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే.. పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను దెయ్యంలా పట్టి పీడించిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ నియంతృత్వ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. ఆ చేదు జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలిప్పుడిప్పుడే మరిచిపోతున్నారన్నారన్నారు.

ఆ చీకటి ఒప్పందమేంటి...?

ఈడీ ని పావుగా చేసుకొని కేడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కాంగ్రెస్ అగ్ర నాయకులపై బీజేపీ పెడుతున్న అక్రమ కేసులను బీఆర్ఎస్ నాయకులు సమర్థించడం వెనుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆధారాల్లేకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా... ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బీజేపీ పెడుతున్న అక్రమ కేసులపై స్పందించాల్సిన అవసరం రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన గురించి మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారడం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు తమపై విమర్శలు చేస్తున్నారన్నారు.

ఆ కనీస అవగాహన లేదా..?

జాతీయ పార్టీలో నిర్ణయాలన్నీ అధినాయకత్వమే తీసుకుంటుందనే కనీస అవగాహన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందనే విషయం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు పట్టకుండా కేంద్రంతో తరచూ తగువు పెట్టుకున్న మీకెలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం కోసం ఒక ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని, ఈ విషయంలో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన తరచూ ఢిల్లీకి వెళ్లడం వల్లే సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, కాజీపేట్ లో కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ నిమ్జ్ విషయంలో కదలికొచ్చిందనే విషయాన్ని మరువొద్దన్నారు.

మీ అప్పులకు వడ్డీ కడుతుందేవరూ...? మీరు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ... గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న మాపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణ మాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు మీ కంటికి కనిపించడం లేదా అని మంత్రి ప్రశ్నించారు.

మీకు నచ్చకపోతే తొలగించాలా...? ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. ఆయన నచ్చాల్సింది తెలంగాణ ప్రజలకు... తమకు, తమ కేడర్‌కు కాదన్నారు. మీరు నచ్చకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశమిచ్చారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఇప్పటికీ మీరే అధికారంలో ఉన్నట్లుగా ప్రవర్తించడం మీకే మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

## కవిత ఎపిసోడ్‌ను డైవర్ట్ చేయడానికే కేటీఆర్ డ్రామా : పీసీసీ చీఫ్ మహేష్

**న్యూస్ డెస్క్, 24 మే (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యల్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఖండించారు. ఇంట్లో కుంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమవుతున్నాడని, ఏకు మేకై మరో పవర్ సెంటర్ రావడంతో మతిభ్రమించి రేవంత్ రెడ్డిపై నోటికొచ్చిన వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో జరిగిన బీఆర్ఎస్ తప్పిదాలను కవిత ఎత్తి చూపారని, ఆ ఎపిసోడ్ ను డైవర్ట్ చేసేందుకే కేటీఆర్ సీఎం రేవంత్ పై ఆరోపణలు చేశారన్నారు.

కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంతో కేటీఆర్ భయపడుతున్నాడని, బీఆర్ఎస్, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పార్టీ పగ్గాల కోసం కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో హరీష్ రావు అదనుకోసం ఎదురు చూస్తున్నారని, త్వరలోనే బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందని తెలిపారు. మరోవైపు కేసీఆర్ ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారన్నారు. నిజానికి కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలెవరో ప్రజలందరికీ తెలుసని, పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే, కవిత జెండా ఎగరవేసినట్లు క్లియర్ గా అర్థమవుతుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

## రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, 24 మే (కెరటం న్యూస్):** శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం నందు మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కొరకు 20.05.2025 నుండి 24.05.2025 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను వారి పాఠశాలలో అమలుపరిచి విద్యార్థులు అభ్యసన స్థాయిలను పెంచాలని కోరారు.జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్య ను విద్యార్థులకు అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్థాయి వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరైనదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా గ్రామాల్లో ఉన్న వివో సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ఎఫ్ఎల్ఎన్ పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంచాలన్నారు.బడి పాట కార్యక్రమం నందు పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని,ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయుచున్న పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కలిగించాలని,పాఠశాలలో అమలు చేయుచున్న ఎండిఎం, యూనిఫార్మ్, ఉచిత నోట్ బుక్స్ మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ గురించి వివరించాలన్నారు.



# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

**● ఇచ్చిన హామీ మేరకు మంజూరు పట్టాలు ఇస్తున్నాము ● కోనరావుపేట మండల అభివృద్ధికి కృషి ● ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ● పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు ● కోనరావుపేట మండలంలో 561 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన విప్, కలెక్టర్**



**కోనరావుపేట, 24 మే (కెరటం న్యూస్):** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం కోనరావుపేటలో రెండో విడత క్రింద 561 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు విప్, జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. కోనరావుపేట మండలంలోని బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తి చేయిస్తామని తెలిపారు. మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, కోనరావుపేట మండలంలో 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.





**ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయండి**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాష,పిడి హౌసింగ్ శంకర్,డిఆర్డిఒ శేషాద్రి, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ శంకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**కూకట్ పల్లి, 24 మే (కెరటం న్యూస్ ):** తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యుజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



**పరకాల, 24 మే (కెరటం న్యూస్):** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి బావగారైన చెన్నారావుపేట సింగిల్ విండో చైర్మన్ ముప్పిడి సత్యనారాయణ రెడ్డి ఈరోజు అకాల మరణం చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , పరకాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి



**మంథని, 24 మే (కెరటం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 28న చేపట్టిన సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, సీనియర్ ఉద్యమకారుడు ఎక్కేటి అనంతరెడ్డి తెలిపారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 28న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో నిర్వహించనున్న ఉద్యమకారుల సమావేశానికి మంథని నియోజకవర్గంలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమం చేసిన ఉద్యమకారులకు జిల్లా కేంద్రంలో 250 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని, రూ. 25 వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని ఝార?ండ్ రాష్ట్రంలో ఇస్తున్న విధంగా సంక్షేమ పథకాల్లో 20% రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఉచిత బస్సు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఉద్యమకారులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యమకారులు దేవుళ్ళ విజయ్ కుమార్, జాడి జంపయ్య, గోగుల రాజిరెడ్డి, కాశీపేట సాంబయ్య, పల్లె రాజయ్య, రొడ్డ లింగయ్య, కండెల సమ్మయ్య, గుండ్రెడ్డి మల్లారెడ్డి, మంథని విజయకుమార్, మిట్ట సత్యనారాయణ, పోరెడ్డి గోపాల్ రెడ్డి లు కోరారు.

# వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని గా ప్రేమ్ కుమార్ ఎన్నిక



**వనపర్తి, 24 మే (కెరటం న్యూస్):** పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.ప్రేమ్ కుమార్ విజయానికి కృషి చేసిన గ్రామ పెద్దలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు అని వారు అన్నారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, గెలిపే ప్రధాన ఏజెండగా కాంగ్రెస్ పార్టీ నాయకుడి గా,కార్యకర్త గా,సైనికుడి గా పనిచేయాలని పిలుపునిచ్చారు.చిన్న వయసులోనే నాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు,అందరితో ఐకమత్యంతో ఉంటూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు,కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు, మండల స్థాయి సమావేశాలకు,జిల్లా స్థాయి సమావేశాలకు, ముందు వరుసలు ఉండి అధ్యక్షుని హోదాలో నడిపిస్తానని ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు నా అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని జీ.ప్రేమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస్ రెడ్డి మాజీ గ్రామ సర్పంచ్, ఆర్.జగదీశ్వర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కె.జగదీశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ.సి, వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. విజయ్ కుమార్, డిఎస్.మహేష్,ఉప్పరి రామచంద్రయ్య,పట్నం సత్తన్న,గొల్ల మల్లన్న, సుంకరి యాదయ్య, ఎం.శ్రీనివాసులు, పి.మల్లికార్జున్, జి.ఆంజనేయులు, సాకే కృష్ణయ్య, జివిఎల్.అనంత రెడ్డి, జివిఎల్ మహేశ్వర్ రెడ్డి, వడ్డే శేఖర్,దిండు రవి, మిల్లర్ రాజు,కుమ్మరి కొండన్న,సాదిక్,లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటీటీలోకి 'హిట్ 3'.. అధికారికంగా ప్రకటించిన సంస్థ



మూవీ న్యూస్ , 23 మే (కెరటం న్యూస్): నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ 3' . మే 1న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అభిమానులను మెప్పించింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. హిట్ ఫ్రాంఛైజీలో భాగంగా వచ్చిన ఈ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించగా.. రావు రమేశ్, సూర్య శ్రీనివాస్, అదిల్ పాలా కీలకపాత్రలు పోషించారు.

## థియేటర్ల బంద్ లేదు: సమస్యల పరిష్కారానికి కొత్త కమిటీ.!



మూవీ న్యూస్ , 23 మే (కెరటం న్యూస్): తెలుగు సినీ పరిశ్రమలో థియేటర్ల బంద్ ఉండబోదని స్పష్టమైంది. థియేటర్ల యజమానులు, నిర్మాతల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైనట్లు తెలుస్తుంది. తెలుగు ఇండస్ట్రీలో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని సినీ వర్గాలు ప్రకటించినట్లు సమాచారం. దీనిపై కాసేపట్లో అధికారిక ప్రకటన వెలువడనుంది. పరిశ్రమలోని సమస్యలను సమగ్రంగా చర్చించి, పరిష్కరించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ మే 30వ తేదీ నుండి వరుస సమావేశాలను నిర్వహించనుంది. వీలైనంత త్వరగా అన్ని సమస్యలను పరిష్కరించడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుతం ప్రొడ్యూసర్లు, ఎగ్జిబిటర్ల మధ్య థియేటర్ల రెవెన్యూ షేరింగ్ విధానంపై చర్చలు జరుగుతున్నాయి. గతంలో జూన్ 1 నుంచి థియేటర్ల సమ్మెకు వెళ్లాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించినప్పటికీ, తాజా పరిణామాలతో ఆ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మే 24న జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ప్రొడ్యూసర్స్ మరియు ఎగ్జిబిటర్స్ మధ్య కీలక జాయింట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో రెండు పక్షాల మధ్య సామరస్యపూర్వక పరిష్కారాన్ని కనుగొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## సెలబ్రిటీలు ఈ విషయంలో తెలియకుండానే వివాదాల్లో చిక్కుకుంటున్నారు: సునీల్ శెట్టి





ఆమిర్ ఖాన్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'సితారే జమీన్ పర్'. జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల ఈ సినిమా ట్రైలర్ విడుదలైన దగ్గరి నుంచి ఇది వార్తల్లో నిలుస్తూనే ఉంది. 'బాయ్‌కాట్ సితారే జమీన్ పర్' అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతూనే ఉంది. ఆపరేషన్ సిందూర్ గురించి ఆమిర్ స్పందించలేదనే కారణం ఒకటైతే.. గతంలో తుర్కియే పర్యటనలో ఆయన ఆ అధ్యక్షుడితో దిగిన ఫొటో ఇప్పుడు వైరల్ కావడం మరో కారణం. తాజాగా దీనిపై బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి స్పందించారు. సెలబ్రిటీలు వారికి తెలియకుండానే వివాదాల్లో చిక్కుకుంటున్నారని అన్నారు."ప్రేక్షకులు ఎప్పుడూ బాలీవుడ్‌కు మద్దతు ఇస్తూనే ఉంటారు. దేశం గురించి మాట్లాడాల్సి వస్తే రాజకీయనాయకులు మాట్లాడతారు. దేశ ప్రయోజనాల కోసం అయితే మేం కచ్చితంగా మద్దతు ఇస్తాం. బాలీవుడ్‌లో ఎక్కువమంది దేశభక్తి కలిగినవారు ఉన్నారు. మూవీ న్యూస్ , 23 మే (కెరటం న్యూస్): దేశభక్తి చిత్రాలు కూడా ఎన్నో వచ్చాయి" అని సునీల్‌శెట్టి అన్నారు. ఇక బాయ్‌కాట్ సితారే జమీన్‌పర్ గురించి మాట్లాడుతూ.. 'ప్రజలు గతంలో జరిగిన విషయాలను మర్చిపోయి.. వినోదం కోసమే సినిమాలను చూడాలి. అప్పటికీ, ఇప్పటికీ తుర్కియే పరిస్థితి వేరు. అప్పటి ఫొటో ఆధారంగా ఇప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదు. సెలబ్రిటీలు పెద్ద ఈవెంట్‌లకు వెళ్లినప్పుడు ఎంతోమంది ఫొటోల కోసం వస్తారు. వారి వివరాలు కనుక్కొని వారితో ఫొటోలు దిగలేం కదా.. ఒకవేళ వారికి ఫొటోలు ఇవ్వకపోతే మళ్లీ మీడియానే మమ్మల్ని నిందిస్తుంది. ఈ విషయంలో సెలబ్రిటీలంతా తెలియకుండానే చిక్కుల్లో పడుతున్నారు" అని చెప్పారు.

బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖా , జెనీలియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్. ప్రసన్న తెరకెక్కిస్తున్నారు. ఇటీవల భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. దీంతో ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడకుండా ట్రైలర్ గురించి మాట్లాడారంటూ కొందరు విమర్శించారు.

## 22 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు.. ఓటమి దిశగా జింబాబ్వే

స్పోర్ట్స్ న్యూస్ ,24 మే (కెరటం న్యూస్): ఇంగ్లండ్‌తో 22 ఏళ్ల తర్వాత టెస్టు మ్యాచ్ ఆడుతున్న జింబాబ్వే జట్టుకు ఓటమి తప్పేలా లేదు. నాటింగ్‌హామ్ వేదికగా జరుగుతున్న నాలుగు రోజుల ఈ ఏకైక టెస్టులో రెండో రోజు కూడా ఇంగ్లండ్‌దే పైచేయిగా నిలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 498/3తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ 96.3 ఓవర్లలో 6 వికెట్లకు 565 పరుగులవద్ద డిక్లేర్ చేసింది.



తన ఓవర్‌నైట్ స్కోరుకు మరో రెండు పరుగులు జోడించి ఓలీ పోప్ (166 బంతుల్లో 171బీ 24 ఫోర్లు, 2 సిక్స్‌లు) అవుటయ్యాడు. హ్యారీ బ్రూక్ (50 బంతుల్లో 58బీ 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించాడు. జింబాబ్వే బౌలర్లలో ముజరబాని 3 వికెట్లు తీయగా... చివాంగ, సికందర్ రజా, మధెవెరెలకు ఒక్కో వికెట్ లభించింది.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే జట్టు 63.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ బ్రియాన్ బెనెట్ (143 బంతుల్లో 139బీ 26 ఫోర్లు) వీరోచిత సెంచరీ చేశాడు. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (64 బంతుల్లో 42బీ 6 ఫోర్లు), సీన్ విలియమ్స్ (41 బంతుల్లో 25బీ 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు.

ఇంగ్లండ్ బౌలర్లలో స్పిన్నర్ షోయబ్ బషీర్ 3 వికెట్లు తీయగా... అట్కిన్‌సన్, బెన్ స్టోక్స్‌లకు రెండు వికెట్ల చొప్పున లభించాయి. స్యామ్ కుక్, జోష్ టంగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 300 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించిన ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా జింబాబ్వేకు ఫాలోఆన్ ఇచ్చింది.

ఫలితంగా రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన జింబాబ్వే రెండో రోజు ఆట ముగిసే సమయానికి 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 30 పరుగులు చేసింది. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో జింబాబ్వే ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకోవాలంటే మరో 270 పరుగులు చేయాలి.

## అందుకే షమీని ఎంపిక చేయలేదు : అగార్కర్ క్లారిటీ

స్పోర్ట్స్ న్యూస్ ,24 మే (కెరటం న్యూస్): ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు 18 సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. టీమిండియా టెస్టు కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ నియమితుడయ్యాడు. సాయిసుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి యువ ఆటగాళ్లు తొలి భారత టెస్టు జట్టులో చోటు దక్కించుకోగా.. కరుణ్ నాయర్, శార్దూల్ ఠాకూర్ వంటి వెటరన్ ప్లేయర్లు తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు.




అయితే ఈ జట్టులో స్టార్ పేసర్ మహ్మద్ షమీకి చోటు దక్కకపోవడం అందరిని ఆశ్చర్యపరిచింది. టెస్టు క్రికెట్‌లో అపారమైన అనుభవం ఉన్న షమీని సెలక్టర్లు ఎందుకు పక్కన పెట్టరాన్న ప్రశ్న అందరిలోనూ ఉత్పన్నమవుతోంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ టూర్‌కు షమీని ఎంపిక చేయకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ క్లారిటీ ఇచ్చాడు.

"షమీ గత వారం రోజులగా కాలి మడమ నొప్పితో బాధపడుతున్నాడు. కొన్ని ఎంఆర్ఐ స్కాన్లు కూడా చేయించుకున్నాడు. ఐదు టెస్టుల సిరీస్ మొత్తం ఆడే సామర్థ్యం అతనికి ఇంకా రాలేదు. సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేస్తే షమీపై వర్క్ లోడ్ పడుతోంది. మా వైద్య బృందం సూచన మేరకు అతడిని ఈ సిరీస్‌కు పక్కన పెట్టాల్సి వచ్చింది.

షమీ ఈ సిరీస్‌కు ఫిట్‌గా ఉంటాడని మేము కూడా ఆశించాము. కానీ దురదృష్టవశాత్తూ అతడి ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ఫిట్‌నెస్ లేని ప్లేయర్ ఎంపిక చేయడం కంటే వేరే ఆటగాడికి అవకాశమివ్వడం ఉత్తమమని భావించాము. అందుకే షమీని ఇంగ్లండ్ టూర్‌కు ఎంపిక చేయలేదు" ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ పేర్కొన్నాడు.

షమీ తన చివరి టెస్టు మ్యాచ్.. డబ్ల్యూటీసీ ఫైనల్-2023లో ఆస్ట్రేలియాపై ఆడాడు. 34 ఏళ్ల మహ్మద్ షమీ తన కెరీర్‌లో ఇప్పటివరకు 64 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి.. 229 వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ 3.30 ఉంది. ఈ ఫార్మాట్‌లో అతను 6 సార్లు 5 వికెట్ల హాల్‌తో సత్తా చాటాడు.